ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి




## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు - జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
-అనుమతి లేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిషేధం డీజేలు, టపాసులు పూర్తిగా నిషేధం,
- సీసీ కెమెరాల నిఘాలో న్యూ ఇయర్ వేడుకలు చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర -మిగతా 2లో..

### టార్గెట్ కు మించి లోన్లు మంజూరు చేసిన ఇందల్వాయి

## యూనియన్ బ్యాంక్



ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 28

ఇందల్వాయి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ టార్గెట్ నుంచి మంజూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో గత నెల 11. 1. 2025 నాటికి నిర్దేశించిన టార్గెట్ 3 కోట్ల రూపాయలు కాగా ఆ టార్గెట్ ను మించి లోన్ మంజూరు చేసిన. బ్యాంక్ మేనేజర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ప్రత్యేకంగా మహిళా సంఘాల బుక్ కీపర్. సి ఏ లు కీలక పాత్ర పోషించి లోన్ ప్రక్రియ సజీవుగా పూర్తి చేయడంతో టార్గెట్ నుంచి సాధించగలిగినట్టు బ్యాంక్ వర్గాలు తెలిపాయి ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సబ్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మహిళా సంఘాల బుక్కీ పండ్లుకీలక పాత్ర పోషించి లోన్ ప్రక్రియ సజీవుగా పూర్తి చేయడంతో టార్గెట్ నుంచి సాధించగలిగినట్టు బ్యాంక్ వర్గాలు తెలిపాయి ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సబ్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మహిళా సంఘాల బుక్ కీపర్ లకు సీఐలకు సీసీలకు ఏపీఎంకు అభినందనలు తెలియజేశారు. బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ మహిళా సంఘాల సహకారం వల్లే గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక అభివ ృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలను నిరంతరం అందిస్తూ లబ్ధిదారులకు చేరవలసిన సౌకర్యాలు మరింత మరి ఎక్కువగా చేయాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల బుక్ కీపర్ లకు సీ ఏ ఏలకు క ృతజ్ఞతలు తెలిపారు ఎల్లవేళలా యూనియన్ బ్యాంక్ సేవలను ప్రజలకు అందించే విధంగా తమ వంతు సహకారం కొనసాగించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సునీత సిసి ఉదయ్ ఫీల్డ్ ఆఫీసర్ అసిస్టెంట్ ఆఫీసర్ బ్యాంక్ మేనేజర్ సిఏలు కవిత మమత మౌనిక లావణ్య రాధిక ఇతర సిఏలు పాల్గొన్నారు




- రైతులకు కలిసివచ్చిన కాలం
- ఆశించిన స్థాయిలో కురిసిన వర్షాలు
- ప్రాజెక్టులు, చిన్ననీటి వనరులకు జలకళ
- రెండు పంటలకు సరిపడా నీరు
- ఆరంభమైన రైతు భరోసా, యాసంగి సీజన్ నుంచి అమలు
- యాసంగిలో సన్నాలకు అందని రూ. 500 బోనస్
- పత్తి రైతులకు దక్కని మద్దతు ధర

కామారెడ్డి, డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)
ఈ ఏడాది కూడా పంటల సాగుకు ఢోకా లేకుండా పోయింది. వరుణుడు కరుణించడంతో జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలతో రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలో గల ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు జలకళను సంతరించుకోవడంతో రైతులకు సాగు నీటికి తిప్పలు తప్పాయి. ఈ ఏడాది ప్రారంభం యాసంగి సీజన్లో ఆ తర్వాత వానాకాలం సీజన్లో వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలను రైతులు సమృద్ధిగా సాగు చేశారు. ప్రస్తుతం ఈ యాసంగి సీజన్కు సమయాత్తం అవుతున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కటొక్కటిగా అమలు చేస్తున్నది. అర్హులైన రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ తో పాటు గతేడాది వానాకాలం సీజన్లో సన్న

-మిగతా 2లో..

### నూతన సంవత్సరం ఆనందంగా

# మొదలవ్వాలి

వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

నూతన సంవత్సర వేడుకల ద ృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఆధారంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలీస్ బ ృందాలు వాహనాల తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.

పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఫామ్ హౌస్‌లు, క్లబ్బులు, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలకు భయాందోళన కలిగించే క్రాకర్స్, టపాసులు, అధిక శబ్దం కలిగిన డీజేలు, "ఆర్.కే స్ట్రా" సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. శబ్ద కాలుష్యం వల్ల వ ృద్ధులు, అనారోగ్యంతో హార్ట్ సోక్ బాధపడేవారికి ప్రాణాపాయం కలగవచ్చని పేర్కొన్నారు.

జిల్లాలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పోలీసుల ముఖ్య సూచనలు :

బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించడం నిషేధం.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం %--% డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.

మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం, మైనర్‌లకు మద్యం విక్రయించడం నేరం.

త్రిబుల్ రైడింగ్ చేస్తే సైలెన్సర్ కూడా తొలగించడం జరుగుతుందని, వాహనాలు, శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్ చేయబడతాయని అన్నారు.

ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, గుంపులుగా రోడ్లపై తిరగడం చేయకూడదని, డీజేలు, టపాసులు, అధిక శబ్ద పరికరాలు పూర్తిగా నిషేధం.

న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట ఆన్లైన్‌లో అపరిచితులకు బ్యాంక్ వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దు.

అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100 కు సంప్రదించాలని అన్నారు.

జిల్లా ప్రజలు పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలకు సహకరించి, చట్టాన్ని గౌరవిస్తూ నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మీ ఆనందం మీ కుటుంబానికి గర్వకారణంగా ఉండాలి గానీ, బాధకు కారణం కాకూడదని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.

# సాగు భూములకు రైతు భరోసా



గడిచిన వర్షాకాలంలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మొదట పెద్దగా వర్షాలు పడక పోయినా జూలై చివరి వారం నుంచి సెప్టెంబర్ వరకు జోరుగా కురిసాయి. 960.6 సాధారణ వర్షపాతానికి గాను 1003.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

రైతుభరోసా పథకం కింద ఎకరానికి 7,500 చొప్పున రెండు పంటలకు 15 వేల రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తర్వాత ఆ పథకాన్ని ఆరంభించింది. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా కాకుండా ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున మాత్రమే ఇచ్చారు. 3 ఎకరాలకు పైగా భూములు ఉన్న వారికి పెట్టుబడి సాయాన్ని ఇవ్వలేదు. గడిచిన వానాకాలం సీజన్‌లో మాత్రం పూర్తి స్థాయిలో వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ప్రస్తుత యాసంగి సీజన్‌కు ఇంకా రైతుభరోసా నిధులు జమ కాలేదు.



ధాన్యాన్ని పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున 101 కోట్ల రూపాయలకు పైగా బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేసింది. . పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్నా కూడా అమలు చేయడం లేదు. దీంతో అకాల, భారీ వర్షాలు, చీడపీడల వల్ల పంటలు నష్టపోయే రైతులకు ఎలాంటి పరిహారం అందకుండా పోతున్నది. పంటల బీమా ఉంటే కొంత భరోసా ఉండేది. కానీ ప్రభుత్వం ఆ పథకం గురించి ప్రస్తావించక పోవడంతో పథకాన్ని అమలు చేస్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ధాన్యానికి ప్రభుత్వ మద్దతు లభిస్తున్నప్పటికీ పత్తి రైతులకు మాత్రం లభించలేదు.

జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలు..

## రాష్ట్ర స్థాయి పోటీలకు హోసకొత్తూరు విద్యార్థిని ఎంపిక



కమ్మర్ పల్లి డిసెంబర్ 28,ప్రజా జ్యోతి

కమ్మరపల్లి మండలంలోని హోసకొత్తూరు ఉన్నత పాఠశాలకు చెందిన రోషిత (8 వ తరగతి)అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యింది. ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ వివరాలు తెలుపుతూ ఇటీవలే జిల్లాలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీలలో రిషిత మంచి ప్రతిభ కనబర్చుడంతో సెలెక్టర్ లు రాష్ట్ర స్థాయి కు ఎంపిక చేశారని అన్నారు. ఈ నెల 28 నుండి మూడు రోజుల పాటు నారాయణపేట్ లో జరుగనున్న పోటీలలో పాల్గొంటుందని, పీడీ మాధురి తెలిపారు. విద్యార్థినీని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో 141 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు



**ధర్పల్లి :డిసెంబర్/28 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి లో గల శివాజీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండాను ఎగరేసి పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘ పోరాటంలో ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొని ఇక లేదు కాంగ్రెస్ పార్టీ అన్న క్షణంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు నాయకులు కార్యకర్తలు ఎందరు మారిన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అలాగే ఆటుపోటుని ఎదుర్కొని దేశంలో అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధర్పల్లి గ్రామ సర్పంచ్ జెసిబి శ్రీనివాస్ అన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ జెసిబి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, పుప్పాల సుభాష్, హొనాజీపేట్ సొసైటీ చైర్మన్ జనార్ధన్, సురేందర్ గౌడ్, అబ్దుల్ హమీద్, సురేష్, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు

## మహారాజుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులకు,ఘనంగా సన్మానం



**ఇందల్వాయి, డిసెంబర్ 28,( ప్రజా జ్యోతి న్యూస్):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గానికి మహారాజుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్ద మనుషులు లింగాపురం శ్రీకాంత్, కార్ల సుమన్, పల్లె సాయిలు, ఇందల్వాయి జైపాల్, కార్ల భాస్కర్, ఖర్దారం శంకర్, లింగాపురం గంగారం, వడ్డే గంగాధర్, కడుదూరం సంతోష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా సరఫరా చేయాలి



**ఇందల్వాయి, డిసెంబర్ 28,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే యూరియా సరఫరా చేయాలని గౌరవ కమిషనర్ వ్యవసాయ శాఖ తెలంగాణ ఆదేశాల మేరకు నేటినుండి బుకింగ్ యాప్ ద్వారా యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ విలేకరుల సమావేశంలో ఆదివారం తెలిపారు. సందర్రేగా ఆయన మాట్లాడుతూ ఈ బుకింగ్ యాప్ ద్వారా నేరుగా రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో గ్రామ ప్రజలు రైతులు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి సమాచారం కోసం వ్యవసాయ అధికారి ఇందల్వాయి, లేక సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. బుకింగ్ చేసుకునే రైతులు తమ యొక్క ఐడి తో పాటు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సంబంధిత ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.

# 2026 క్రొత్త సంవత్సరంలో నైనావిద్యుత్ ఆర్టిజన్ జీవితాలు మారేనా...??

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 28**

బీబీపేట మండల కేంద్రంలో విద్యుత్ ఆర్టిజెన్ నాయకులు నాంపల్లి మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలోనైనా విద్యుత్ ఆర్టిజన్ ల జీవితాలు మారుతాయి అని కామారెడ్డి జిల్లా ఆర్టిజన్లు అటు ప్రభుత్వం వైపు, ఇటు యాజమాన్యం వైపు, ఆశగా ఎదురు చూస్తున్నామని సీనియర్ ఆర్టిజన్ జిల్లా నాయకులు, ఎం నాంపల్లి.ప్రభుత్వం పట్ల ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను మోసం చేసిందని, తమను పర్మినెంట్ చేసిందని అబద్ధపు మాటలతో కాలయాపన చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 20వేల ఆర్టిజన్ కుటుంబాలు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 24 గంటల సరఫరాకు నిరంతరం ఆర్టిజన్ కార్మికుల కృషి చేస్తున్నారని, ఇదే క్రమంలో చాలీచాలని వేతనాలతో, గత 20,,25 సంవత్సరాల నుండి వెట్టిచాకిరికి గురయ్యారని తన నిస్సహాయతను వ్యక్తపరిచారు. విద్యుత్ సంస్థలో సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఏపీఎస్పీ రూల్స్ వర్తింపజేయాలని, ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షాన నిలబడుతుందని వారన్నారు. ఒకే సంస్థలో ఒకే రోల్ ను ప్రవేశపెట్టాలని బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను విద్యుత్ ఆర్టిజన్ కార్మికులపై అమలు పరుస్తూ వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తాము సంస్థను నమ్ముకుని నిస్వార్ధంగా నిబద్ధతతో సంస్థ అభివృద్ధికి తమ శక్తిని వయస్సును ధారపోశామని, వీటన్నింటినీ ప్రభుత్వం గుర్తించాలని వారన్నారు. నేడు 20వేల ఆర్టిజన్ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలతో భార్యా పిల్లలను పోషించలేని దీనస్థితిలో ఉన్నారని, సమాజానికి వెలుగునిచ్చే కార్మికుని జీవితం అంధకారంలోకి నెట్టబడిందని వారు కన్నీరు మున్నీరయ్యారు. అటు చావలేక బతకలేక కుటుంబ పోషణ భారమై మానసిక వేదనతో బ్రతుకులు వెలదీస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, ఈ యొక్క కొత్త సంవత్సరంలోనైనా, విద్యుత్ ఆర్టిజన్ బతుకులలో వెలుగులు నింపాలని, ఏపీ ఎస్పీ రూల్స్ కల్పించి, 20వేల పైచిలుకు కుటుంబాలను ఆదుకొని వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. 20 వేల పైచిలుకు ఆర్టిజన్ కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటాయని అన్నారు.



# ఈత చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



## – జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)**

ఈత చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్ ఎక్సైజ్ అధికారులను కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో ఆయన ఎక్సైజ్ అధికారులకు గౌడ కులస్తుల సమస్యను విన్నవించారు. తెలంగాణ వంటి ప్రాంతాల్లో వ్యక్తులు భూమి కోసం, నిర్మాణాల కోసం ఈత, తాటి చెట్లను చట్టవిరుద్ధంగా నరికివేస్తున్నారు, దీనివల్ల గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోంది, దీనిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.



**సమస్యకు కారణాలు పరిణామాలు:**

అక్రమ నరికివేతలు: భూమి విలువ పెరగడంతో లే అవుట్లు వేయడం కోసం ఈత చెట్లు అడ్డం వస్తున్నాయని నరికివేస్తున్నారు.

జీవనోపాధికి ముప్పు: తాటి, ఈత చెట్ల నుండి కల్లు గీసుకొని జీవించే గీత కార్మికుల ఉపాధి దెబ్బతింటోంది.

ప్రభుత్వ స్పందన: చెట్లు నరికివేసే వారిపై ఎక్సైజ్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి.

కొన్ని సందరాల్లో: కొన్నిసార్లు రైతులు తమ పొలాల్లో చెట్లు అడ్డుగా ఉన్నాయని తొలగిస్తున్నారు, కానీ దీనిపై కూడా నిబంధనలు ఉన్నాయి.

ముగింపు: భూమి కోసం అత్యాశతో కొందరు వ్యక్తులు, సంస్థలు ఈత చెట్లను నరికివేస్తుండగా, దీనిని నివారించడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.


# విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

బాంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న ఆరాచకాలకి నిరసన గా బాంగ్లాదేశ్ ప్రభుత్వ ఉగ్రవాదా దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇకపైన వారి పైన చర్యలు తీసుకోకపోతే భారత ప్రభుత్వం భారత సైన్యం ఊరుకునేది లేదని హెచ్చరించడం జరిగింది. అలాగే వివిధ రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వార్థం కోసం హిందువుల పైన జరుగుతున్న అరాచకాలను మారణ హోమాలను కూడా చూస్తూ నోరు మెదపకుండా ఉన్నారు. పాలస్తీనా జై పాలస్తీనా జై అన్నటువంటి రాజకీయ నాయకులు ఎక్కడికి వెళ్లారు. ఈ హిందూ సమాజం పైన జరుగుతున్న దాడులు గుర్తుకు రావట్లేదా ఏమైనా అంటే సెక్యులర్ అని వాగడం తప్ప మరొకటి తెలియని ఈ సెక్యులర్ రాజకీయ నాయకులకి బుద్ధి చెప్పే రోజు ముందుందని బంగ్లాదేశ్ లో జరిగిన సంఘటన మీ ఇంట్లో మీకు లేదా మీ వాళ్ళకి జరిగితే తప్ప మీరు బయటకు రారా అప్పుడు గాని మీరు హిందువులని మీకు గుర్తు రాదా హిందూ సమాజానికి ఆపద వచ్చింది అంటే ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా హిందూ సమాజం కోసం ప్రతి ఒక్క హిందూ బంధువు రాజకీయ నాయకుడు ఆలా కదలి ఒచ్చినాడే మనమంతా హిందువులాగా బ్రతక గలం అని లేదంటే బంగ్లాదేశ్ లో జరిగిన




మరణ హోమం మన పైన కూడా జరిగే అవకాశం ఉంటుందని వి హెచ్ పి బజరంగ్దళ్హెచ్చరిస్తుంది.ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ జిల్లాస్థాయి కార్యకర్తలు సర్పంచ్ బండి ప్రవీణ్ ఉప సర్పంచ్ నవీన్ బజరంగ్దళ్ జిల్లా సహ సంయోజకడెం సాయి కుమార్, విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రకండ అధ్యక్షులు పట్టణ రమేష్ రెడ్డి,కార్యదర్శి కోటూరి విజయకుమార్,కడెం నిఖిల్, భరత్, టీవీ అంజు, నోముల సందీప్,బోల్గాం శ్రీనివాస్, డిష్ శ్రీను, దుర్గా వాహిని మాతృశక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి సర్పంచ్ అభ్యర్థులను సన్మానించిన గొల్లపల్లి యాదవ సంఘం వార్డు సభ్యులు



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నూతన సర్పంచ్ అభ్యర్థులను గొల్లపల్లి యాదవ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి బాలమల్లు భూమయ్య మల్లేష్ బీరయ్య మల్లేష్ రాజమల్లు ప్రవీణ్ కొత్తరాజు గొల్లపల్లి వాట్సాప్ లో రెడ్డి మల్లేష్ కందూర్ సుమన్ కందూరి అనిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు



**సదాశివనగర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ141వ ఆవిరావే దినోత్సవం వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జెండా ఎగరవేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, సిడిసి చైర్మన్ ఇర్షాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మండల నాయకులు రూపేందర్ రెడ్డి, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు కవిన్, మండల యూత్ అధ్యక్షులు శ్యాంబాబు, నగర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాంధారిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ అవిరావే దినోత్సవ వేడుకలు

**గాంధారి డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141వ అవిరావే దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేశాన్ని పరాయి పాలన బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసి, భారత దేశ ఆవిష్కరణకు నాంది పలికిన పార్టీగా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ అవిరావే దినోత్సవం సందరరేగా పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ స్థాపించబడిందని, స్వాతంత్ర్య పోరాటంలో పార్టీ నాయకులు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విలువలను కాపాడుతూ ప్రజల మధ్య మరింత బలంగా పనిచేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అవిరావే దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.



# పల్లెపాలనలో మహిళలకు స్వేచ్ఛనివ్వండి

## డా.పోలం సైదులు ముదిరాజ్

**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీలకు సర్పంచ్ నియామకాలు జరిగిపోయాయి.డిసెంబర్ 22న అధికారికంగా ప్రమాణస్వీకారాలు చేసి గ్రామనూతనపాలకుల కొలువుదీరారు.1992లో 73వ రాజ్యాంగ సవరణ,ఆర్టికల్ 243డి ప్రకారం స్థానికసంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించగా,దానిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నివిభాగాల్లో మహిళా రిజర్వేషన్ 50శాతానికి పెంచి అమలుచేస్తున్నారు.దీనివల్ల సగం మంది మహిళలు గ్రామపంచాయతీలకు నాయకత్వం వహిస్తున్నారు.అందులోభాగంగా తెలంగాణలో మొన్నజరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 6వేలకుపైగా మహిళలు సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు.అందులో జనరల్ స్థానాలలో 2446,బీసీ మహిళల స్థానాలు 942,ఎస్సీ మహిళల స్థానాలు 908,ఎస్టీ మహిళలు 1434 స్థానాలు పొందగా,అందులో అత్యధికంగా నల్గొండజిల్లాలో 404 మహిళా సర్పంచ్ స్థానాలుండడం గమనార్హం.

**పూర్వం ఆడవారంటే వంటింటికే..!**

పరిమితం,వారిపై చులకన భావన ఉండేది.అలాగే ఆడశిశువులను కనడానికి,చదివించడానికి శ్రద్ధ వహించేవారుకదు.

అలాంటి వివక్షత నుండి కాలక్రమేణా వచ్చిన మార్పులవలన నేడు మహిళలు అన్నిరంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతున్నప్పటికి ఇంకా అక్కడక్కడా కొంత వివక్షతకు గురవుతున్నారనడంలో నిజంలేకపోలేదు.

ఆనాడు భారతీయ మెదటి మహిళా..!

అధ్యాపకురాలుగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలే మొదలుకొని,నేటి వాస్తవిక సమాజంలో ఎందరో మహామణుల కృషిఫలితంగా నేడు వారికంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకోవడమే గాకుండా "మాకెవరు సాటి - మాకు మేమే సాటి" అనేలా మగవారుచేసే ప్రతి పనినిచేస్తూ నిరూపిస్తున్న తరుణం,ఒక్కరంగంలో గాకుండా ప్రతిరంగంలోకి ప్రవేశించి మహిళసత్తా అంటే ఏంటోనని పలువురికి ఆదర్శముగా నిలుస్తున్న ఆదర్శమహిళలెందరో ఉన్నారు.అలాగే సాహిత్యరంగంలో సైతం ఎందరోమహిళలు ఎన్నోరచనలు చేస్తూ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.అందులోభాగంగా ఎన్నో అవార్డులు,రివార్డులు అందుకుంటున్న దాఖలాలున్నాయి.ఇవియేగాకుండా విభిన్నరంగాలలో మహిళామణులు తమకంటూ ఒకస్థానాన్ని ఏర్పరచుకొని మేముసైతం అనిచెప్పే సందర్భరేలో ప్రస్తుత మహిళాలోకమున్నది.

ప్రత్యేకంగా పాలకవర్గంలో మహిళామూర్తులు..!

ఆదర్శవంతమైన పాలనగావించి తమ ధైర్యసాహసాలను చెప్పకనే చెప్పడం జరిగింది.అలాంటి సందర్భరేలో గ్రామీణప్రాంతాలలో దానికివిరుద్ధంగా జరుగుతుందని చెప్పడంలో ఎలాంటి అబద్ధంలేదు.స్థానికఎన్నికలలో రిజర్వేషన్ల కారణంగా ఎన్నికైన మహిళా వార్డుమెంబర్లు,సర్పంచులు,రాజకీయనాయకులు అవకాశం రాకపోవడంతో వారిభార్యలను,తల్లులను ఎన్నికలబరిలో దిగబెట్టి,ఆయాస్థానాలను చేజిక్కించుకోవడం జరిగింది.కానీ వారిని కేవలం సంతకాలకే పరిమితంచేసి,వారిస్థానాలలో భార్యచాటు భర్తలా అధికారాలను చెలాయించడం జరుగుతుందంటే మహిళలకు మగవారిచ్చే గౌరవం ఏపాటిదో తెలియకనే తెలుస్తుంది.కార్యాలయాలలో ఎన్నికకాబడిన మహిళామణులున్నా కూడా ఏదైనా అవసరనిమిత్తం వెళ్ళితే,ముందుగా వారిభర్తను లేదా కుమారుడిని కలిసి విషయంచెప్పి అనుమతి తీసుకుంటేగానీ పనికానీ పరిస్థితి దాపురించిందంటే అతిశయోక్తిలేదు.బయటిప్రపంచానికి మగవారికి సమానంగా గౌరవిస్తున్నట్లు చట్టాలు చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో చేసేపని దేనికిసూచియో అర్థంకానీ పరిస్థితి.

ఎందరో ఆదర్శమహిళలు పోరాడి..!

రాజ్యాంగపరంగా వారికంటూ స్థానాలుండాలని పోరాడితే ఇలాంటి అవకాశాలు పొందడం జరిగింది.గానీ చివరికి అధికార చెలాయింపు,నిర?యాలు తీసుకునే స్వేచ్ఛ వారికి లేకపోవడమనేది బాధాకరం.ప్రస్తుత సమాజంలో చాలా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉన్నదంటే కారణం ఆ కుటుంబబాధ్యతలను మహిళామణులు లేదా భార్యభర్తలిద్దరు కలిసి చూసుకోవడమనేది నగ్నసత్యం.అలాంటి తరుణంలో పూర్తిగా నిర?యబాధ్యతలు వారికేఇస్తే గ్రామాన్నిసైతం బాగుపరుస్తారు . . కదా ! ఎందుకీ ఈ ఆడచాటు మగపెత్తనం ?అనే అనుమానం కలగకమానదు.



అంటే రాజ్యాంగపరంగా వారికంటూ...!

అవకాశాలిస్తూ,వాటిని మగవారు చేతులోకి తీసుకోవడం సరైన పద్ధతేనా ?ప్రభుత్వాలు వీటిపై దృష్టి కేంద్రీకరించి సరైనచర్యలు తీసుకోని,వారికి ప్రత్యేకశిక్షణలిస్తూ,స్వతహాగా నిర?యం తీసుకునేలా,వారితరుపున మగపెత్తనం లేకుండేవిదంగా చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా వున్నది.ఇలా చేయనియెడల స్థానికసంస్థలలో ఆడవారికి ప్రత్యేక రిజర్వేషన్స్ వలన ఎలాంటి ఫలితంలేదని గ్రహించాలి.కావున ఎన్నికలలో గెలిచిన మహిళలకు పూర్తిగా స్వేచ్ఛ ఉండేలా,వారిపై వారి కుటుంబసభ్యుల నియంత్రణ లేకుండేలా,కార్యాలయాలలో ఆడచాటు మగపెత్తనం ఉండకుండా చర్యలు తీసుకుంటూ మహిళలకు వచ్చిన రిజర్వేషన్స్ ను గౌరవిస్తూ,సహకరించే విదంగా ప్రభుత్వాలు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఇంటికి దీపం ఇల్లాలు అంటారు...!

ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళల నిర?యాలే శిరోధార్యం, అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయనడం సైతం జగమెరిగిన సత్యం.వారికి పూర్తి స్వేచ్ఛనిస్తే రుజువుచేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా పగ్గాలు చేపట్టి,ఒక మహిళాశక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభాపాటిల్ దేశప్రథమ పౌరురాలు (రాష్ట్రపతి)గా విధులు నిర్వహిస్తే, ప్రస్తుతం ద్రౌపదిముర్ము విధులు నిర్వహించడంలేదా ?గతంలో సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయలేదా? నిర్మలా సీతారామన్ ప్రస్తుత దేశఆర్థికమంత్రిగా సేవలందించడం లేదా ? గత మూడుపర్యాలుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ కొనసాగుతుండగా,గతంలో సుచేతా కృపాలాని,శీలాదీక్షిత్,మాయావతి,జయలలిత,వసుంధర రాజే, ఉమాభారతి,రబ్రీదేవి,ఆనందిబెన్ పటేల్ ఇలా మహిళామణులెందరో వివిధరాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా,మంత్రులుగా,కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా?అంతెందుకు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైతం..!

సీతక్క మరియు కొండా సురేఖ మంత్రులుగా విధులు నిర్వహించడం జరుగుతుంది.అలాగే విభిన్నరంగాలలో స్వతంత్రంగా నిర?యాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు.ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టిసారించి,స్వతహాగా నిర?యాలు తీసుకుంటూ పాలకరంగంలో రాణించినమాట వాస్తవంగాదా !కానీ గ్రామాలలోకి వచ్చేసరికి ఎక్కువశాతం వారిని స్వంత నిర?యాలు తీసుకునే అవకాశం ఇవ్వకపోవడమనేది దేనికినిదర్శనమో అంతుపట్టనిప్రశ్నగా మిగిలిపోతుంది.పుట్టుకతోనే ఎవరు అన్నీ నేర్చుకోరు,క్రమంగా అర్థమవుతుంటాయి,వారికి ఆ స్వేచ్ఛనిస్తే రాణిస్తారనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు.

రాజ్యాంగం పరంగా ఎవరి హక్కులను కాలరాయ కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతిఒక్కరిపై ఉన్నది.ఇకనైనా మార్పు రావాలని ఆశిద్దాం.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌కు సన్మానం


### పద్మశాలి సంఘం

**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు గా ఎన్నికైన చౌకి చిన్న లక్ష్మీ, కోట్ల ప్రియాంక, మదాసు శ్రీనివాస్, లకు సంగం అధ్యక్షుడు దోమల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తన గెలుపులో సహకరించిన పద్మశాలి సంఘం సభ్యులకు అందరికి ధన్యవాదములు తెలిపి ఇదే విధంగా గ్రామ అభివృద్ధిలో ఇదేవిధమైన సహకారం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కాముని కృష్ణ?, సెక్రెటరీ సుప్పని రవి , కోశాధికారి భూపతి శ్రీనివాస్, పద్మశాలి సంఘ చెందిన పాండి నాయకులు, కుల బంధువులు పాల్గొన్నారు.



## తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**గాంధారి డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చాటాపురం సత్యనారాయణకు గాంధారి మండలంలో ఘన సన్మానం నిర్వహించారు. 1999%--%2000 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, చాటాపురం సత్యనారాయణ జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా తన సేవలను విస్తరించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత మరింత మందికి ఆదర్శంగా నిలవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1999%--%2000 బ్యాచ్‌కు చెందిన మానేటి స్వరాజ్, పత్తి రవి, అన్నవరం రాజు, ఆకుల శ్రీనివాస్, చిరుకూరి అభిలాష్, కోర్వేల్ శ్రీనివాస్, తూర్పు సందీప్, కాంతు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడికి స్లాబ్

**- ఇచ్చిన మాట ప్రకారం సొంత నిధులతో ఆలయ నిర్మాణం**

**- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**





**భిక్కనూరు, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని జంగంపల్లి లక్ష్మీ నగర్ తండాలో సేవాలాల్, దుర్గామాత ఆలయ నిర్మాణానికి ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి ఎమ్మెల్యే తన సొంత నిధులతో, ఆలయాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం రోజు ఆలయ నిర్మాణంలో భాగంగా స్లాబు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, కార్యదర్శి అత్తెలి తిరుమలేష్, గ్రామ అధ్యక్షుడు కుమ్మరి నరేష్, మోతి ప్రమీల,ప్రకాష్ నాయక్, హరీ రామ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 28. (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పార్టీ జెండాను ఆవిష్కరించి,కాంగ్రెస్ పార్టీ చారిత్రక ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.
జెండా ఆవిష్కరణ అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరస్పరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను ఈ సందరరేగా నేతలు గుర్తుచేశారు.పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసి, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, లౌకికతకు పునాది వేసిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు.అలాగే దేశ ప్రజల సంక్షేమం కోసం



కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తోందని, పేదలు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం క ృషి చేస్తున్న పార్టీగా కాంగ్రెస్ గుర్తింపు పొందిందని నాయకులు తెలిపారు.నేటి పరిస్థితుల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని వారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధ ృతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొని ఆవిరావే దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్28(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిరావేం దినోత్సవంను ఆదివారం డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క ృషి చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ 100 సంవత్సరాలు దాటిన అతిపెద్ద పార్టీ అని ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తూ రాష్ట్ర అభివ ృద్ధికి బాటలు వేస్తోందని వారు తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో నుండి మహాత్మా గాంధీ పేరును బిజెపి ప్రభుత్వం తొలగించడం అత్యంత దారుణమని ఇప్పటికైనా ఆలోచించి మహాత్మా గాంధీని గౌరవిస్తూ మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీలు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్,మండల మైనారిటీ అధ్యక్షులు ఇమాం,యూత్ ప్రెసిడెంట్



శ్రీరాంగౌడ్,సర్పంచులు ప్రభుగౌడ్,మన్నే వెంకట్,మురళీగౌడ్,నిరుడి సంజీవరావు,గోపాల్ పెట్ గ్రామ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్,నాయకులు సురేందర్ గౌడ్,సురేందర్ రెడ్డి,బుర్రకాయల బాబు,మండల కమిటీ కోఆర్డినేషన్ సభ్యులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరికొండలో ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు బాకారం రవి

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 28 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిరావే దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కాంగ్రెస్ చరిత్రను, సిద్ధాంతాలను గుర్తు చేశారు.
ఈ సందరరేగా బాకారం రవి మాట్లాడుతూ%ొదేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డా. బీఆర్ అంబేద్కర్ వంటి మహానుభావుల ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు.ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలే కాంగ్రెస్ పార్టీకి మూల సిద్ధాంతాలని స్పష్టం చేశారు.పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.నేటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపగల ప్రత్యామ్నాయ శక్తిగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, పార్టీ సిద్ధాంతాలను గ్రామగ్రామానికీ తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, మండల మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ హసీఫ్, వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, నర్సింగరావు, మామిడి కింది నరేందర్, గ్యామ శోభన్, గాండ్ల సతీష్, దేగం సాయన్న, చేపూరు రాజా గౌడ్, చిట్యాల రవిశంకర్, సలీం, నరేష్, జాఫర్తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందరరేగా పార్టీ జెండాకు గౌరవ వందనం చేసి, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు




## మున్నూరు కాపు మండల సంగం ఆధ్వర్యంలో సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో, మున్నూరు కాపు మండల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ హనుమాయెల్ల నవీన్, పోసానిపెట్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గంద్ర అంజయ్య, రామరెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు వార్డు సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో రామారెడ్డి మండల మునూరు కాపు కడెం శ్రీకాంత్, అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట భూమన్న, జిల్లా సెక్రెటరీ అంజయ్య, కోశాధికారి కుంట అంజన్న,రామారెడ్డి మండల సెక్రటరీ కాలా హనుమాన్లు, కోశాధికారి డప్పు స్వామి, మండల కోఆర్డినేటర్ బండి లింగం, గౌరవ అధ్యక్షుడు పైడాకుల క ృష?, రామారెడ్డి మున్నూరు కాపుల సంఘం మండల కమిటీ సభ్యులు,మున్నూరు కాపు కుల బాంధవులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్28(ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు అన్నారు.ఆదివారం తాడ్వాయి మండలంలో జరిగిన మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ మండలంలో చినూర్ గ్రామానికి చెందిన కొండా మీరతాయి బీజేపీలో చేరారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కేంద్రలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి,సంక్షేమ పథకాలు ఆకర్షితులై బీజేపీలో చేరానని,పార్టీ అవకాశం కల్పిస్తే నాగిరెడ్డిపేట్ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు.మండలంలో, విద్యా వైద్యం మరియు రైతుల సంక్షేమానికి తన వంతుగా సేవా చేస్తానని తేలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి,బీజేపీ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి నేరెళ్ల ఆంజనేయులు,రంజిత్ మోహన్,బాపురెడ్డి,మాజీ ఎమ్మెల్యే అరుణతార,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,లింగ రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు నాయకులు విష?,ఓం క ృష?,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎంపీ అరవింద్

**ధర్పల్లి: డిసెంబర్/ 28 (ప్రజా జ్యోతి).**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల బిజెపి సర్పంచులు, ఉప సర్పంచిలను , వార్డ్ మెంబర్లు గా గెలిచిన బిజెపి నాయకులను ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో, ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఉప సర్పంచ్లను వార్డు నెంబర్లను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు అధ్యక్షుడు గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ధర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మైపాల్ యాదవ్, జిల్లా నాయకులు నక్క రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు



# ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరు మార్పుపై కాంగ్రెస్ తీవ్ర నిరసన

## సిరికొండలో గాంధీ విగ్రహం ముందు ఆందోళన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 28 (ప్రజాజ్యోతి)**

మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మార్చడాన్ని నిరసిస్తూ, సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు గురువారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ, దేశంలో కోట్లాది గ్రామీణ పేదలు, కూలీలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం అత్యంత సిగ్గుచేటు చర్యగా అభివరి?ంచారు. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాదని, గాంధీ ఆశయాలను, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్యగా పేర్కొన్నారు. గాంధీ పేరు దేశానికి ఒక ఆదర్శమని, పేదల కోసం అహింస మార్గంలో సాగిన మహానాయకుడి ఆశయాలతో రూపొందిన పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం మార్చడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగానికి అడ్డుకట్ట వేసి, పేద కుటుంబాలకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై రాజకీయ రంగు పులుముతూ, ప్రజల హక్కులను క్రమంగా క్షీణింపజేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం స్వరూపాన్ని మార్చడం ద్వారా పేదల హక్కులను హరించాలనే ప్రయత్నం జరుగుతోందని



విమర్శించారు. ప్రభుత్వం తన నిర?యాన్ని వెంటనే ఉపసంహరించుకుని, మహాత్మా గాంధీ పేరు యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, గాంధీ చూపిన మార్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో కూడా ఆందోళనలు, ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సయ్యద్ అసిఫ్ మల్లేష్ యాదవ్ నర్సింగరావు, మామిడి కింది నరేందర్, గ్యామ శోభన్, గాండ్ల సతీష్, దేగం సాయన్న , మొట్టల రామ్, చేపూరి రాజా గౌడ్, చిట్యాల రవిశంకర్, సలీం నరేష్ జాఫర్ జనార్ధన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హరి హర పుత్ర అయ్యప్ప స్వామి శోభాయాత్ర





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 28**

బీబీపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున సాయంత్రం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఊరేగింపు అయ్యప్ప దేవాలయం మొదలుకొని ప్రధాన వీధుల గుండా బాజా భజంత్రీలతో, ఆట పాటలతో, భజన సంకీర్తనలతో అంగ రంగ వైభవంగా ఊరేగించడం జరిగింది.ఇందులో మున్నూరు కాపు సంఘ సభ్యులు కోలాటాలు మరియు స్వాములు, మాతాస్వాములు ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా కదిలారు. అందరికీ ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి శోభా యాత్ర లో అయ్యప్ప సేవ సంఘం అధ్యక్షులు చందుపట్ల విట్టల్, కార్యదర్శి భాశెట్టి నాగేశ్వర్, కోశాధికారి పరశురామ గౌడ్, గురు స్వామి చంద్రశేఖర్, సర్పంచ్ ఎదుల్ల సాద్వీక, ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్, భూమా గౌడ్, ఉప్పల సాయి, ఏంబరిస్వామి, మరియు అయ్యప్ప స్వాములు, మాత స్వాములు మరియు గ్రామ పెద్దలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజి సెతు సింది నిరడి సంఘం అధ్యక్షులుగా ఆర్గుల్ సురేష్ మేకల




**ఆర్మూర్,డిసెంబర్28(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మాజీ సెతు సింది సంఘ సర్వ సభ్య సమావేశం సంఘం భవనం లో ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించరు. ఇ ఎన్నికల్లో సంఘ ముఖ్య సలహాదారిగా గంట సదానందం,అధ్యక్షులు గా ఆర్గుల్ సురేష్, ఉపాధ్యక్షులు గా రాజన్న, ప్రధాన కార్యదర్శి గా లింగన్న, ఉప కార్యదర్శులు గా సంజీవ్, బాబురావ్, కోశాధికారి గా సత్యం, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగే 9 గురుని కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది ఇ సమావేశం లో మూడు నియోజకవర్గలా సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మోర్తాడ్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)**

మోర్తాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవ సందరరేగా ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ విగ్రహం దగ్గర కేంద్రప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ను పేరు మారుస్తామని చెప్పడం సరికాదుఅని మీరు కొత్త పథకాలు ప్రవేశపెట్టి పేరు పెట్టుకోండి గాని ఉన్న పథకాల పేరు మారిస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్ మాజీ గోపి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనోజ్ గాండ్లపేట గ్రామ అధ్యక్షుడు సాయిరాం కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడి పెద్ద గంగారం చిన్న గంగారం సుదన్ చిట్టి నరేష్ కొమురశ్రీధర్ పెండెం శ్రీనివాస్ బాబు ఏలాల మోహన్ ముస్కు రమేష్ రాజ కళ్యాణ్ నాగభూషణం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మోర్తాడ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడిగా గడ్డం అనిల్ కుమార్



**మోర్తాడ్ డిసెంబర్28(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం మండల సర్పంచుల ఫోరంను ఏకాగ్రంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా గడ్డం అనిల్ కుమార్ దొన్కల్ ఉపాధ్యక్షులుగా కలిగిరి రాధా రవి పాలెం ప్రధాన కార్యదర్శిగా కన్నాల మానస లక్ష్మణ్ ధర్మోరా కోశాధికారిగా ధని సుభాష్ చంద్ర గాండ్ల పెట్ కార్యవర్గ సభ్యులుగా వనజ నర్సా గౌడ్ ముత్యాల భాజమ్మ రాములుపెగడ విజయ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు మార్పు చేయొద్దు...

**ధర్పల్లి :డిసెంబర్ /28 (ప్రజా జ్యోతి)**

మాహత్మ గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్పల్లి సర్పంచ్ జెసిబి శ్రీనివాస్ మాట్లాడుతూ2001 కరోనా టైంలో ప్రజలకు ఉపాధి కొరకు ఈ స్కీంను అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టడం జరిగింది అప్పటినుంచి పేదవారిని ఆదుకుంటూ పని లేని వారికి పని కల్పిస్తూ ఉపాధి కల్పించింది అలాంటి పథకం నుండి మహాత్మా గాంధీ పేరును మార్చి ఏం చేయాలనుకుంటున్నారు బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నారూ

ఈ కార్యక్రమంలో ధర్పల్లి సర్పంచ్ జెసిబి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్, సొసైటీ మాజీ చైర్మన్ లు చిన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి,అబ్దుల్ హమీద్, పుప్పల సుభాష్, సురేందర్ గౌడ్, పోతరాజు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



## నూతన సర్పంచ్‌లతో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఆత్మీయ సమావేశం

### ఆకట్టుకున్న మిట్టపల్లి సురేందర్ – పాటమ్మా రాంబాబు మాట–%ముచ్చట

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 28**

బీబీపేట మండలంలో గల జనగామ గ్రామంలో తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తన నివాసంలో కామారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని మండలాల గ్రామాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆదివారం జనగామ గ్రామంలో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రముఖ గాయకులు మిట్టపల్లి సురేందర్, లిపాటమ్మా రాంబాబులిలతో నిర్వహించిన 'మాట%-- %ముచ్చట' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి సంభాషణలు, అనుభవాలు, ప్రజాజీవితంపై చేసిన వ్యాఖ్యలు సమావేశానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందరరేగా గ్రామాభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతంపై విస్త ృతంగా చర్చ జరిగింది. గ్రామాల అభివ ృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా సమన్వయంతో పని చేయాలని సుభాష్ రెడ్డి నూతన సర్పంచ్ లకుపిలుపునిచ్చారు.

ఇట్టి కార్యక్రమంలో ప్రతి మండలం లోని సర్పంచ్ లు వార్డు సభ్యులు అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు,పుర ప్రముఖులు ,తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

